# September - 2025

## రాస్ కేవీకేను సందర్శించిన ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు



శాస్త్రవేత్తలకు కార్యక్రమాలను వివరిస్తున్న కేవీకే ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసులు

**రేణిగుంట, న్యూస్‌టుడే:** రేణిగుంట మండలంలోని కరకంబాడి పంచాయతీలో ఉన్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని హైదరాబాదుకు చెందిన భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి(ఐసీఏఆర్)-అటారి వారు పరిశీలించారు. ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు డాక్టర్ ఏఆర్ రెడ్డి, డాక్టర్ మాలతి, డాక్టర్ తుషార్ రంజన్‌లు సోమవారం ఇక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇక్కడ రైతుల కోసం చేపడుతున్న మల్బరీ సాగు, అజోల్లా పెంపకం, భూసార పరీక్షా కేంద్రం, వర్మీ కంపోస్టు తయారీ, ఔషధ, కలప మొక్కల నర్సరీతో పాటు అధిక సాంద్రత పద్ధతిలో మామిడి సాగు, కోళ్ల పెంపకం, వివిధ ఉద్యాన పంట ప్రదర్శన క్షేత్రాల గురించి రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.శ్రీనివాసులు వారికి వివరించారు. చిత్తూరు ఆత్మ వారి సహకారంతో రాస్ కేవీకే వారు నిర్వహిస్తున్న ప్రదర్శనా క్షేత్రాల్లో భాగంగా రేణిగుంట మండల రైతులకు 'సొనాలి' రకం కోడి పిల్లలను శాస్త్రవేత్తల చేతులు మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు సుధాకర్, దివ్య, రాముకుమార్, అనుషా, ప్రియాంక, సురేష్, రైతులు పాల్గొన్నారు.



పాడిరైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న రాస్ అధికారులు

## పశుపోషణతో ఆర్థిక ప్రగతి

**ఏర్పేడు, న్యూస్‌టుడే:** వ్యవసాయంతో పాటు పశుపోషణ చేపట్టడంతో రైతులు ఆర్థిక ప్రగతిని సాధించవచ్చునని రాస్ వీడీ బాలాజి రెడ్డి తెలిపారు. మండలంలోని పాపానాయుడుపేట రాస్ కార్యాలయంలో సోమవారం 97 మంది పాడి రైతులకు రూ.48 లక్షల రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రోజువారీ ఆదాయం పొందే వాణిజ్య పంటలు, అధిక పాల ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. దూడదశ నుంచి పాలు ఇచ్చే దశ వరకు పశువుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో కేవీకే పశువైద్య శాస్త్రవేత్త డా. అనూష, వేదాచలం, ముని పార్థసారధి, మునేంద్ర, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

Date : 09/09/2025 EditionName : ANDHRA PRADESH( TIRUPATI ) PageNo :

## విద్యార్థులకు మట్టి నమూనాలపై అవగాహన



మాట్లాడుతున్న సాయిల్ టెస్టింగ్ లేబరేటరీ అధికారి పుష్పాంజలి

**బుచ్చినాయుడు కండ్రిగ ,సెప్టెంబర్ 9(ఆంధ్రప్రభ):** పీఎం ఆర్కే వి వై పథకం కింద జడ్పీ హైస్కూల్లో స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 8వ, 9వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు మట్టి నమూనాలు సేకరించే విధానంపై సాయిల్ టెస్టింగ్ లాబరేటరీ తిరుపతి అధికారి పి.పుష్పాంజలి అవగాహన కల్పించారు.ఆమె సిద్ధాంతపరంగా వివరిస్తూ, ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ ద్వారా విద్యార్థులకు మట్టి సేకరణ విధానాన్ని చూపించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్టీసీ ఏవో శ్రీనివాసులు, కె.వికె ల్యాబ్ టెక్నీషియన్ ప్రియాంక, ఆత్మ బిటియం శైలజ, మండల వ్యవసాయ అధికారి కె.షణ్ముగం, సైన్స్ టీచర్ శివప్రసాద్, ఇంచార్జ్ హెచ్ఎం ధనుంజయులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారంతో స్వయం ఉపాధి



(శ్రీకాళహస్తి, వెలుగు న్యూస్)

చిరువ్యాపారంతో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త దివ్యసుధ చెప్పారు. తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ), చిత్తూరు వారి సహకారంతో సోమవారం శ్రీకాళహస్తి మండలంలో చిరు ధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దివ్యసుధ మాట్లాడుతూ... జిల్లాలో గత 32ఏళ్లుగా కేవీకే చిరు ధాన్యాలతో ఆధారిత ఉత్పత్తులు తయారు చేసుకోవచ్చన్నారు. వాటిని చిరు వ్యాపారం చేసుకుంటే మహిళలు స్వయం ఉపాధిని పొందవచ్చన్నారు. మనకు అందుబాటులో ఉన్న సహజ వనరులు, వ్యవసాయ ఉత్పత్తులతో ఉప ఉత్పత్తులు తయారు చేసి మార్కెటింగ్ చేసుకుంటే ఆర్థిక పరిస్థితులు మెరుగు పడతాయన్నారు. సాధారణంగా దొరికే కాయకూరలుతో పచ్చళ్లు... పండ్లతో శీతల పానీయాలు తయారు చేసుకుని మార్కెటింగ్ చేసుకుంటే స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. పుట్టగొడుగులతో కూడా మంచి ఆదాయం ఉంటుందన్నారు. వీటిపై రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమాల్ని ఉపయోగించుకొని మహిళా రైతులు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లవచ్చన్నారు. కార్యక్రమంలో రాస్ మహిళా వాణి ప్రాజెక్ట్ ఆఫీసరు జి.వెంకటేష్, సిబ్బంది, రాస్ మహిళా పొదుపు సంఘాల రైతులు పాల్గొన్నారు.

## అటవీ ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం



కార్యక్రమంలో మాట్లాడుతున్న సైంటిస్ట్ డాక్టర్ శ్రీనివాసులు

**రేణిగుంట, సెప్టెంబర్ 9 (ఆంధ్రప్రభ):** అటవీ ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగానిర్వహించామనిరాస్‌కెవికె సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం నందు గ్రీన్ ప్యానెల్ ఫౌండేషన్ వారి సహకారంతో రైతులకు అటవీ వ్యవసాయం ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రీన్ ప్యానెల్ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ డా. పి. మణికంఠ కావలి వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి డా. ఎం. శ్రీనివాస రెడ్డి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. డా.పి. మణికంఠ, గ్రీన్ ప్యానెల్ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్, మాట్లాడుతూ గ్రీన్ ప్యానెల్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి తెలియచేసిరైతులకు అదనపు ఆదాయం పొందటానికి ప్రోత్సహించే ఉద్దేశ్యంతోనే ఈశిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డా. ఎం. శ్రీనివాస రెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త అధిపతి డా. ఎం. శ్రీనివాస రెడ్డి, కే.వి.కే శాస్త్రవేత్తలు రాము కుమార్, అనూష, కే.వి.కే సిబ్బంది బుచ్చినాయుడు కండ్రిగ మండలం నుండి 55 మంది రైతులు 50 మంది వ్యవసాయ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

10/09/2025 | Chittoor | Page : 10
Source : https://epaper.prabhanews.com

## రాస్ కేవీకేకు 4 ప్రశంస పత్రాలు



ప్రశంస పత్రం అందుకుంటున్న సైంటిస్ట్ డాక్టర్ శ్రీనివాసులు

**రేణిగుంట, సెప్టెంబర్ 4 (ఆంధ్రప్రభ):** రాస్ కృషి విజ్ఞాన కేంద్రంకు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వ్యవసాయ సాంకేతికత పరిశోధన వినియోగ సంస్థ 2025 సంవత్సరం గాను వివిధ విభాగాల్లో నాలుగు ప్రశంస పత్రాలు వచ్చాయని ఆ కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం వేలూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఈనెల 2 నుండి 4 వరకు మూడు రోజులసమయంలో ఆంధ్ర తెలంగాణ పాండిచ్చేరి తమిళనాడు రాష్ట్రాలు చేపట్టిన వివిధ కార్యక్రమాలు ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో రాస్ జనరల్ సెక్రెటరీ వెంకటరత్నం, డాక్టర్ భారతి హరి శంకర్, డాక్టర్ షేక్ ఎన్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## అటవి, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

**రేణిగుంట, న్యూస్‌టుడే:** అటవి, ప్రకృతి వ్యవసాయంపై రైతులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. గ్రీన్ ప్యానెల్ ఫౌండేషన్ వారి సహకారంతో రాస్ కేవీకే వారు మంగళవారం తమ కేంద్రంలో రైతులకు 'అటవీ, ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ డాక్టర్ మణికంఠ, కావలి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కేవీకే శాస్త్రవేత్తలు దివ్య, సుధాకర్, రాముకుమార్, అనూష, సుధా, రైతులు పాల్గొన్నారు.



రైతులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

Date : 10/09/2025 EditionName : ANDHRA PRADESH( TIRUPATI ) PageNo : 04

Hans India

# RASS-KVK head receives Best Scientist award

HANS NEWS SERVICE
TIRUPATI

RASS Krishi Vigyan Kendra (KVK) Senior Scientist and Head Dr S Srinivasulu has been honored with the best Agronomy Scientist in Agricultural Extension. The award was presented during the Kisan Mahotsav–2025 held at KL University, Guntur, by Eruvaka Foundation and Eruvaka Telugu Monthly Magazine on Friday.

Andhra Pradesh Agricultural Mission Vice-Chairman Marreddy Srinivas Reddy, Eruvaka Magazine Editor Raghava Rao, and MSME Chairman Tammireddy Sivasankar presented the award. Dr Srinivasulu was recognised for his efforts in promoting cost-saving and modern farming practices such as direct seeding of paddy with drum seeders, mechanised rice transplanting, improved varieties of oilseeds and pulses, soil fertility-based fertiliser use, and integrated farming systems. These methods have benefited many farmers and improved their incomes. RASS General Secretary and RASS-KVK Chairman Dr S Venkata Ratnam, along with KVK scientists, congratulated him on receiving this achievement.



RASS-KVK senior Scientist and Head Dr S Srinivasulu receiving the award at a function in Tirupati on Friday

27/09/2025 TIRUPATI Pg 03

epaper.eenadu.net



అవార్డు అందజేస్తున్న దృశ్యం

## డాక్టర్ శ్రీనివాసులుకు ఉత్తమ శాస్త్రవేత్త అవార్డు

**రేణిగుంట:** రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులుకు 'వ్యవసాయ విస్తరణలో ఉత్తమ అగ్రానమి శాస్త్రవేత్త' అవార్డు లభించింది. గుంటూరులోని కేఎల్ విశ్వవిద్యాలయంలో ఏరువాక ఫౌండేషన్, తెలుగు మాసపత్రిక వారు సంయుక్తంగా కిసాన్ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులుకు రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్‌ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏరువాక మాసపత్రిక ఎడిటర్ రాఘవరావు, ఎంఎస్‌ఎంఈ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివ

Date : 27/09/2025 EditionName : ANDHRA PRADESH( TIRUPATI ) PageNo : 04

Hans India

# 'Nutri or terrace gardening gives chemical-free food'

HANS NEWS SERVICE
TIRUPATI

A five-day training programme on 'Nutri Garden and Terrace Gardening' was concluded at RASS – Krishi Vigyan Kendra (KVK) here on Saturday.

The programme organised in collaboration with ICAR–NAARM, Hyderabad, was aimed at promoting chemical-free food through home-grown vegetables.

RASS-KVK Chairman Dr S Venkataratnam, the chief guest at the valedictory function, said that most vegetables and leafy greens available in the market are grown with excessive use of chemical fertilisers and pesticides, which can harm health. He stressed that cultivating nutri or terrace gardens at home ensures safe food and also gives an opportunity to earn money by selling surplus produce.

Senior scientist and KVK Head Dr S Srinivasulu encouraged trainees to make use of the knowledge and start their own gardens.

He assured that KVK would continue to guide and support farmers and individuals who want to grow further as entrepreneurs.

At the end of the training, vegetable seed kits, grow bags, vermicompost, coco peat, and rose cans were given to participants to help them start their gardens.

KVK scientists Divya Sudha, Sudhakar, Ramu Kumar were present.




28/09/2025 TIRUPATI Pg 03

epaper.eenadu.net

## పెరటితోటల పెంపకంతోనే రసాయన రహిత ఆహారం సాధ్యం

**రేణిగుంట, న్యూస్‌టుడే:** పెరటితోటల పెంపకంతోనే రసాయన ఎరువులు లేని ఆహారం సాధ్యమని రాస్ కేవీకే ఛైర్మన్ డాక్టర్ వెంకటరత్నం తెలిపారు. ఐసీఏఆర్-నార్మ్ వారి సహకారంతో 'పోషకాహార తోటలు, మిద్దెతోటల పెంపకం'పై నిర్వహించిన 5 రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. మనం తింటున్న కూరగాయలు, ఆకుకూరలు అన్నింటి సాగులోనూ విచక్షణారహితంగా రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగిస్తున్నారన్నారు. అటువంటి ఆహారం తినడం వల్లే అనారోగ్య పాలవుతున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద పెరటితోటలు లేదా మిద్దె తోటలు పెంచాలన్నారు. అనంతరం శిక్షణ పొందిన వారికి ధ్రువీకరణ పత్రాలు, కూరగాయల కిట్లు, గ్రో బ్యాగ్స్, వర్మి కంపోస్టు, రోజ్‌క్యాన్ తదితరాలను పంపిణీ చేశారు. రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, శాస్త్రవేత్తలు దివ్యసుధ, సుధాకర్, రాము కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

Date : 28/09/2025 EditionName : ANDHRA PRADESH( TIRUPATI ) PageNo : 05

www.suryaa.com

30 Sep 2025 - Page 9

## "చూడి ఆవులు మరియు లేగ దూడల సంరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలంలోని అన్నూరు గ్రామంలో తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) చిత్తూరు వారి సహకారంతో రైతుల కోసం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డా. ఎస్. శ్రీనివాసులు మాట్లాడుతూ పాలు ఉత్పత్తి, వెన్న శాతాన్ని పెంచడంలో అజొల్లా ప్రాముఖ్యత, దానిని సాగు చేసే పద్ధతులు రైతులకు వివరించారు. పశువులకు పచ్చి మేత అందించడానికి బహుళ పశుగ్రాసాల ప్రాముఖ్యత, వాటి సాగు చేసే పద్ధతులు, అలాగే కేవలం 10 సెంట్ల భూమిలోనూ పశుగ్రాస పంటలు పెంచడం ద్వారా పశువుల ఆరోగ్యం పాల ఉత్పత్తి పెరిగే విధానాన్ని సవివరంగా వివరించారు. పశువైద్య శాస్త్రవేత్త డా. డి. అనుష మాట్లాడుతూ, చూడి ఆవులలో, ఈనిన తరువాత వచ్చే పాలు జ్వరం వంటి వ్యాధులను నివారించేందుకు పాటించవలసిన మెళుకువలు, కొత్తగా పుట్టిన దూడలను సంరక్షించే పద్ధతులు, నత్తల నివారణ చర్యలు రైతులకు వివరించారు. అదేవిధంగా ప్రస్తుతం పశువులను ప్రభావితం చేస్తున్న లంపీ స్కిన్ వ్యాధి కారణాలు, చికిత్స మరియు నివారణ చర్యలతో పాటు పొదుగు వాపు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, వచ్చిన తరువాత పాటించవలసిన చికిత్సా పద్ధతులపై అవగాహన కల్పించారు. అలాగే ఆవులలో సబ్ క్లినికల్ మాస్టిటిస్ ని గుర్తించడానికి ఉపయోగించే సర్ఫ్ ఫీల్డ్ మాస్టిటిస్ రీజెంట్ టెస్ట్ (%హాఖీమీ%) గురించి వివరించారు. పశువులకు వివిధ వ్యాధుల నివారణ కోసం పాటించవలసిన సరైన టీకాల షెడ్యూల్ మరియు ప్రాముఖ్యతను రైతులకు వివరించారు.కార్యక్రమం లో భాగంగా రైతులకు లంపీ స్కిన్ వ్యాధి నివారణపై పాంప్లెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డా. ఎస్. శ్రీనివాసులు, పశువైద్య శాస్త్రవేత్త డా. డి. అనుష, అన్నూరు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

